ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

02.08.2024 సమయం .13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ సివిల్ కోర్టుల సవరణ బిల్లు 2024ను శాసనసభ ఈ రోజు ఆమోదించింది.
2. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు వచ్చే శాసన సభ సమావేశాల్లో నూతన క్రీడా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
3. మహిళలను, ఇతరులను కించపరిచేలా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వీడియోలు సృష్టిస్తున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.
4. రాష్ట్ర విద్యారంగానికి సంబంధించి ఇచ్చిన హామీల అమలు చేసి. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ శాసనసభ్యుడు హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ బహిరంగలేఖ రాశారు.

**కోర్టులు:**

తెలంగాణ సివిల్ కోర్టుల సవరణ బిల్లు 2024 ను శాసనసభ ఈ రోజు ఆమోదించింది. శాసనవ్యవహారాల శాఖామంత్రి D శ్రీధరబాబు ఈ బిల్లును ప్రతిపాదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అవసరం అయితే సైబర్ నేరాలను అరికట్టేందుకు కొత్త చట్టాలను తెస్తామని స్పష్టం చేశారు. పేదలు , అమాయకులైన కక్షిదారులకు సత్వర , వేగవంతమైన న్యాయం అందించటమే ఈ బిల్లు ముఖ్యోద్దేశ్యం అని చెప్పారు. సివిల్ జడ్జి న్యాయస్థానాలు , జిల్లా న్యాయస్థానాలలో ఆర్థిక పరిధిని, కక్షిదారులను దృష్టిలో ఉంచుకుని సవరించేందుకు ఈ బిల్లు

అవకాశం కల్పిస్తుందని చెప్పారు. బిల్లుపై BRS సభ్యులు K తారక రామారావు మాట్లాడుతూ, తమ పార్టీ మద్దతు తెలిపారు. ప్రతి జిల్లాలో కనీసం ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు కాగా , కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన మూడు కొత్త నేర చట్టాలకు సంబంధించి ప్రభుత్వం ఒక వైఖరి తీసుకోవాలన్నారు. CPI సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ , నేర చట్టాలపై రాష్ట్ర ప్రభుత్వం అవసరం అయితే అనుబంధంగా మార్పు చేర్పులు చేయాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.

(MSL/Nagender, PTC)

CM శాసనసభ:

రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకే ప్రముఖ క్రీడా కారులకు ఉద్యోగావకాశాలు కల్పించినట్లు ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి చెప్పారు. శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ , త్వరలో రాష్ట్రంలో కొత్త క్రీడా విధానాలను తీసుకువస్తామని చెప్పారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల పాలసీలను అధ్యయనం చేసి ఉత్తమ విధానాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది క్రీడలకు 391 కోట్ల రూపాయిల నిధులను కేటాయించినట్లు , వచ్చే శాసన సభ సమావేశాల్లో క్రీడా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. మండల కేంద్రాల్లో భూములు అందుబాటులో ఉంటే స్టేడియాల నిర్మాణాలను చేపడతామన్నారు. అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు BCCIతో ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని , త్వరలో ఇందుకు భూమిని కేటాయిస్తామన్నారు. హైదరాబాద్ లో గతంలో నిర్మించిన స్టేడియాలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచేలా చర్యలు చేపడతామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఒప్పుకుంటే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

(MSL)

మంత్రి పొన్నం ప్రభాకర్

సామాజిక మాధ్యమాల్లో కొంతమంది కావాలనే తప్పుడు వీడియోలు సృష్టించి మహిళలను అవమానిస్తున్నారని, ఇలాంటి వాటిపై అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.

(HYD -PTC)

అసెంబ్లీ -మహేశ్వర్ రెడ్డి

కోర్టుల్లో సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శాసనసభ సమావేశాల్లో సివిల్ కోర్టుల సవరణ బిల్లుపై మాట్లాడి ఆయన మొదటగా బిల్లును సమర్థించారు. అనంతరం కోర్టుల్లో ఖాళీ లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కోర్టులు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని , దీనిపై దృష్టి సారించాలన్నారు. జిల్లా కోర్టుల్లో పెండింగ్ కేసులు ఎక్కువగా ఉంటున్నాయని , కోర్టుల సంఖ్య పెంచి వెంటనే ఆ సమస్యను తీర్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

(పీటీసీ, హైదరాబాద్)

ఎస్సీ వర్గీకరణ- మంత్రి కోమటిరెడ్డి

షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈరోజు శాసన మండలి సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో తీర్పు రావడం సంతోషకరమన్నారు. దీన్ని రాష్ట్రంలో త్వరితగతిన అమలు చేసే విధంగా కార్యాచరణ ఉంటుందని ఆశిస్తున్నామని చెప్పారు.

(డెస్క్)

ఎస్సీ వర్గీకరణ- ఎమ్మార్పీఎస్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతోనే షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసుకోవడం రాష్ట్రాల పరిధిలోకి తీసుకువస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ పోరాటానికి ఫలితం వచ్చిందన్నారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

కాటమయ్య కిట్లు-పొన్నం ప్రభాకర్

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో కల్లు గీత కార్మికులకు కాటమయ్య కిట్ ల పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈనెల 5 నుంచి మొదలయ్యే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో కాటమయ్య కిట్ల పంపిణీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్ జిల్లా మినహా ఒక్కో నియోజకవర్గానికి 100 చొప్పున 100 నియోజకవర్గాలకు 10 వేల కిట్లు అందిస్తామని మంత్రి తెలిపారు.

(పీఎన్)

**సీఎం-హరీశ్ రావు లేఖ**

రాష్ట్ర విద్యారంగానికి సంబంధించి ఇచ్చిన హామీల అమలు చేసి , సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు , ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ఈరోజు బహిరంగలేఖ రాశారు . విద్యారంగ ప్రయోజనాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అందులో వివరించారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడానికి ముందే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై స్పష్టమైన విధానపర నిర్ణయాలు వెలువరించి , ఆదేశాలు జారీచేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నదని అందులో పేర్కొన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం మరింత మెరుగైన పీఆర్సీ ఎప్పుడు అమలుచేస్తారో విస్పష్టంగా ప్రకటించాలని ,

పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను ఎప్పుడు అనుమతిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పథకం కార్యకర్తలకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే వేతనాలు పెంచాలని కోరారు.

(పీఎన్)

కొత్తగూడెం-కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో   స్వచ్ఛధనం  - పచ్చదనం కార్యక్రమ అమలుపై అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమీక్ష నిర్వహించారు. ఈనెల 5 నుంచి 5 రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో చేపట్టవలసిన అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్యం , తాగునీరు, ఇంకుడు గుంతలు, మొక్కలు నాటడం, రోడ్లపై గుంటలు పూడ్చటం తదితర కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

(పీటీసీ, భద్రాద్రి కొత్త గూడెం)

షెడ్యూల్ బైడ్ సంపూర్ణత అభ్యాన్

కేంద్ర ప్రభుత్వ సంపూర్ణత అ  భియాన్ పథకంలో భాగంగా మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి కాన్పు సమయం వరకు రక్త పరీక్షలు నిర్వహించి , వైద్య సేవలను అందించడం ద్వారా తల్లి బిడ్డల ఆరోగ్య సంర క్షణకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుంటుందని నారాయణ పేట వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సౌభాగ్యలక్ష్మి తెలిపారు. జిల్లాలో అమలవుతున్న సంపూర్ణత అభ్యాన్ కార్యక్రమం గురించి ఆమె ఆకాశవాణికి వివరించారు.

----సౌండ్ బైట్ : (డాక్టర్ సౌభాగ్యలక్ష్మి)

(పీటీసీ, నారాయణపేట్)

నాగార్జున సాగర్

నాగార్జునసాగర్ లో నీటి మట్టం వేగంగా పెరుగుతుండటంతో ఈ సాయంత్రం మంత్రుల బృందం ఎడమ కాలువకు నీటిని విడుదల చేయనుందని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు ఈ సాయంత్రం ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటిని విడుదల చేస్తారని తెలిపారు తెలిపారు. అనంతరం డ్యాం పరిశీలన చేసి నీటి లభ్యతః , వినియోగం పై అధికారులతో సమీక్ష జరుపుతారని కలెక్టర్ వివరించారు.

( పిటిసి, నల్లగొండ జిల్లా)

మధ్యమానేరు-వరద

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మధ్యమానేరు ప్రాజెక్టులో నీటి నిల్వ 11.68 టీఎంసీలకు చేరిందని ప్రాజెక్ట్ అధికారులు వెల్లడించారు. ఎల్లంపల్లి జలాలతో పాటు వరద కాలువ ద్వారా 12 వేల 600 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందన్నారు.

(పిటిసి రాజన్న సిరిసిల్ల)